నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 29, నవంబర్ 2023 | 16 పేజీలు



# ప్రారంభమైన సైలెంట్ పీరియడ్




## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగాపోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30వతేదీ సాయంత్రం 5గంటలకు ముందు 48 గంటలు మంగళవారం నవంబర్ 28సాయంత్రం 5 గంటలనుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు.

# ఆ గట్టునుంటావా.. ఈ గట్టుకొస్తావా..

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే మహిళలు, యువత, రైతుల ఓట్లు అభ్యర్థుల గెలుపు, ఓటములపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. వివిధ పార్టీల అభ్యర్థులు యూత్, మహిళలు, రైతు ఓటర్లపై దృష్టిసారించి ప్రచారం నిర్వహించారు. వారి ఓట్లను తమ వైపు తిప్పుకునేలా గత 15 రోజులుగా నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వలస ఓటర్లు కూడా అభ్యర్థుల గెలుపు, ఓటములపై ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో వలస ఓటర్లను స్వగ్రామాలకు రప్పించేందుకు, ఓట్లు వేయించుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసి రప్పించే పనిలో నిమగ్నమయ్యారు.

వివరాలు 2లో..



- వలస ఓటర్లను రప్పించేందుకు చర్యలు
- గెలుపు, ఓటములపై ప్రభావం చూపనున్న వలస ఓటర్లు
- స్వగ్రామాల్లో ఓటేసేందుకు రప్పిస్తున్న నాయకులు

# ముందుగానే మూతబడ్డ మద్యం దుకాణాలు



కోదాడ టౌన్, ప్రభాతవార్త : ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు మూసివేయాల్సిన మద్యం దుకాణాలు అనాధికారికంగా ఆదివారం నుండే మూతబడ్డ వైనం కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. కోదాడ పట్టణంలో 11 మద్యం దుకాణాలు ఉండగా ఈ నెల 30తో వాటి కాలపరిమితి ముగియడంతో దుకాణదారులు మద్యం దిగుమతి చేయలేదని తెలుపుతున్నప్పటికి వాస్తవంగా సదరు మద్యం చేరాల్సిన చోటుకు ఇప్పటికే చేరిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గడిచిన ఆదివారం నుండి మద్యం దుకాణాలలో మద్యం లభించకపోవడంతో మద్యపాన ప్రియులు అందుబాటులో ఉన్న బెల్ట్‌షాపులలో అధిక ధరకు మద్యాన్ని కొనుగోలు చేయాల్సి వస్తుందని సాధారణ ప్రజలు వాపోతున్నారు.

2వ పేజీలో...

# ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి




- 30వ తేదీన 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- ఓటరు 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాలి
- పోలింగ్‌కు 72 గంటల ముందు పకడ్బందీ నిఘా
- ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్

# వలస ఓటర్లను రప్పించేందుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి

గ్రామాల్లో పనులు దొరకక బతుకు దెరువు నిమిత్తం హైద్రాబాద్ పరిసర ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారు. పనులు అయిపోగానే తిరిగి స్వగ్రామాలకు చేరుకోవడం సర్వసాధారణం. ప్రతి సంవత్సరం గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది వలస వెళ్తూ తిరిగి ఇంటి ముఖం పడుతుంటారు. ప్రస్తుతం పనులు, ఉపాధి నిమిత్తం వలస వెళ్లిన వారిని రప్పించకపోతే ఎన్నికల్లో నష్టం జరుగుతుందనే ఉద్దేశ్యంతో వివిధ పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లను రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కోదాడ నియోజకవర్గంలో 2,41,554 మంది ఓటర్లు ఉండగా 6400 మంది వలస ఓటర్లు ఉన్నట్లు తెలుస్తుంది. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,55,017 మంది ఓటర్లు ఉండగా 25 వేల మంది వలస ఓటర్లు ఉన్నట్లు సమాచారం. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,42,711 మంది ఓటర్లకు గాను 6 వేల మంది వలస ఓటర్లు ఉన్నట్లు తెలుస్తుంది. సూర్యాపేట నియోజకవర్గంలో 2,41,799 మంది ఓటర్లకు గాను 14 వేల మంది వలస ఓటర్లు ఉన్నట్లు పలువురు నాయకులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వలస ఓటర్లందరినీ ఏదో విధంగా రప్పించి ఓట్లు వేయించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో ఓటర్లు ఉండడంతో వారి ఓట్లను ఉపయోగించుకోకపోతే నష్టపోతామని గుర్తించిన నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పిల్లల చదువుల కోసం కొందరు, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాల నిమిత్తం మరికొందరు, కూలీ పనులకై పలువురు కూలీలు వలస వెళ్లి హైద్రాబాద్ తదితర ప్రాంతాల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఫోన్ నెంబర్లు, అడ్రస్‌లు సేకరించి ఆయా పార్టీల అభ్యర్థులు వారిని రప్పించే పనిలో నిమగ్నమయ్యారు. వాహన సదుపాయాలు ఏర్పాటు చేసి రప్పిస్తున్నారు. కొందరు చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఉంటున్నట్లు తెలుస్తుంది. వారిని కూడా అవసరమైతే రవాణా ఖర్చులు భరించైనా రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. హైద్రాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో వలస ఓటర్లు ఉన్నట్లు గుర్తించి వారి ఫోన్ నెంబర్లు, అడ్రస్‌లు సేకరించి గ్రామాలకు రప్పించే పనిపై దృష్టిసారించారు. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు, ఓటములు స్వల్ప మెజార్టీపై ఆధారపడనున్నందున వలస ఓటర్లను రప్పిస్తే ప్రయోజనం కలుగుతుందని నాయకులు ఆశిస్తున్నారు. స్వల్ప తేడాతో ఓటమి పాలైతే ఆ తరువాత భాదపడి ప్రయోజనం లేదని ఉద్దేశ్యంతో రప్పించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రతిసారి జరిగే ఎన్నికల్లో ఈ తతంగం జరగడం సర్వసాధారణం. ఇప్పటికే పలువురు ఓటర్లు గ్రామాలకు చేరుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసింది. అధికారులు ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సెక్టోరియల్ అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా అధికారులు, పోలీసులు నిఘా ఉంచారు. జిల్లాలో ఇప్పటికీ 95 శాతం ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తి అయింది. నేడు మూడవ విడత ర్యాండమైజేషన్ చేయనున్నారు. పోలింగ్ నిర్వహణకు గాను జిల్లాకు 3500 మంది అదనపు సిబ్బందిని కేటాయించారు. కేంద్ర, ఇతర రాష్ట్రాల పోలీసులు జిల్లాకు కేటాయించినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఇప్పటి వరకు 4 వేల మందిని బైండోవర్ చేసినట్లు 460 మందికి వారెంట్ ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. అదనపు సిబ ్బంది గ్రామాలకు చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో కవాతులు కూడా నిర్వహిస్తున్నారు. ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని పోలీస్ అధికారులు కోరుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను కూడా పారదర్శకంగా నిర్వహించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించకుండా అధికారులు నిఘా ఉంచారు. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. 144 సెక్షన్ అమలు చేశారు. ఐదుగురి కంటే ఎక్కువగా గుంపులుగా ఉండకూడదు. సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ రాహుల్‌హెగ్డే పేర్కొన్నారు. రెచ్చగొట్టడం, తగాదాలు, గొడవలు పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచిందన్నారు. ఓటర్లు కాని, స్థానికేతరులు నియోజకవర్గాలు, గ్రామాల్లో, వార్డుల్లో ఉండవద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 100 మీటర్లు, 200 మీటర్లు పరిధి ఆంక్షలు అమలు చేసు_బొడ్డుపల్లి శేఖర్, పోగుల వెంకట్‌రెడ్డి, బొంత వెంకటయ్య, నాంపల్లి సతీష్, పానుగంటి మహేష్, చిరుమామిళ్ల గిరిబాబు, మండల ఇన్చార్జ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ముందుగానే మూతబడ్డ మద్యం దుకాణాలు

మొదటి పేజీ తరువాయి

సంబంధిత వైన్ దుకాణాల నుండి ఆయా పరిధిలోని బెల్ట్ షాపులకు ముందుగానే పెద్ద ఎత్తున మద్యం చేరినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఈ విషయంపై కోదాడ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ శ్రీనివాస్‌ను సంప్రదించగా ఎన్నికల నియామవళి అమలులోకి వచ్చిన అనంతరం నేటి వరకు 242 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.1.92కోట్ల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో 114 బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వాస్తవంగా కోదాడ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం మద్యం నిల్వలు ఉన్న విషయం సంబంధిత శాఖకు తెలిసినా దాడులు చేసేందుకు అధికారులు రాజకీయ పరమైన కారణంతో వెనుకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి బెల్ట్ షాపు నిర్వహకుడు ఏదో రాజకీయ పార్టీకు అనుబంధంగా ఉండడంతో అధికారులు దాడులు చేయడానికి వెనకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి నిబంధనలకు విరుద్దంగా పెద్ద మొత్తంలో మద్యం బెల్ట్‌షాపులకు చేరడంతో సామాన్య మద్యపాన ప్రియులపై ఆర్థిక భారం మోపినట్లు అవుతుంది.

# కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి కర్ణన్ మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్‌రోజు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, విద్యుత్, సి.సి. కెమెరాలు, మెటీరియల్, ఫర్నిచర్ ఇతర సదపాయాలు అన్ని పూర్తి చేయాలన్నారు. ఎజెంట్లకు, అధికారులకు కౌటింగ్ కేంద్రంలోని ప్రవేశించడానికి దారులు వేరువెరుగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్. ఈ చంద్రమోహన్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఈ.ఈ. తిరుపతయ్య, మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి, పరిశ్రమలశాఖ జి.ఎం. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

శాసనసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్‌లు ఓటు వేయడానికి సమస్య లేకుండా అన్ని సదు పాయాలు కల్పించడం జరిగిందని, ఎక్కడ కూడా ఓటర్‌లకు అసౌకర్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజున ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున టోల్ ఫ్రీ నంబర్ 1950కు, సి.విజిల్ ద్వారా, ఎన్నికల కమిషన్ నుండి వచ్చిన పిర్యాదులపై కంట్రోల్ రూం లో సి.పి. ఓ చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌రోజు జిల్లా కలెక్టరేట్ నుండి కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్ లు, కమ్యుని కేషన్ కంట్రోల్ రూం, మీడియా మానిటరింగ్ రూం లో అధికారులు విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ సామగ్రి డి.అర్.సి. నుండి పంపిణీ కి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజు సీనియర్ సిటిజన్‌లు, వృద్దులకు వాహన సౌకర్యం, వాలంటీర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# పినపాక ఏజెన్సీలో పటిష్ట భద్రత ఏర్పాట్లు

**-ఎన్నికల విధుల్లో 500 మంది పోలీసు సిబ్బంది**

**-9 కంపెనీల కేంద్ర బలగాలు**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 28 :** ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన మంగళవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా 500 మంది సిబ్బందితోపాటు 9 కంపెనీల కేంద్ర బలగాలు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలతోపాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు అధనపు బలగాల ద్వారా భద్రత ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి మండలంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉంటుందన్నారు. ప్రతి రూట్‌లో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల విధుల్లో ఇతర డిపార్టుమెంట్ల నుండి 147 మంది హోం గార్డులు 97 మంది, సివిల్ పోలీసులు 96 మందితోపాటు ఏడుగురు సీఐలు, 12 మంది ఎస్సైలు, 50 మంది ఏఎస్సైలు, ఒక్క డీఎస్పీ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. 25 రూట్లు ఉన్నాయని, 120 నక్సల్



ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లు, మరో 124 సాధారణ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

# క్రమ సంఖ్య వివరిస్తూ మీటా నొక్కే విధానంపై అవగాహన

**చిట్యాల రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త**

పల్లెలు, పట్టణాల్లో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్న పలు పార్టీల నాయకులు నమూనా ఈవీఎంలను పట్టుకుని ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్తున్నారు. ఈవీఎంలలో తమ పార్టీ అభ్యర్థి క్రమసంఖ్యను వివరిస్తూ మీటా నొక్కే విధానంపై అవగాహన కల్పించారు. ఈవీఎంపై అభ్యర్థులకు కేటాయించిన గుర్తు పక్కనే నీలిరంగులో ఉన్న మీటా నొక్కితే బీప్‌అనే శబ్దం వస్తుందని చెబుతున్నారు. ఓటర్లతో ఒకసారి వేలితో నొక్కిస్తూ అవగాహన కల్పించారు. మంగళవారం సాయంత్రం 5గంటల వరకు ఈ ప్రక్రియ ముగిసింది.

## పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగాకు టీడీఎస్ మద్దతు

పినపాక నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావుకు తెలంగాణ దళిత సమితి(టీడీఎస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పప్పుల సుధాకర్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత, గిరిజనుల సమగ్ర అభివృద్దికి ఎంతో కృషి చేసిన రేగా కాంతారావుకు మా పూర్తి మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అన్ని సమాజిక వర్గాలకు పినపాక నియోజకవర్గంలో భవనాలు ఏర్పాటుకు కృషి చేసి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిధులు మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు వంగలపూడి శ్రీను, పి.మణిబాబు, ప్రణయ్‌కుమార్, బాబూరావులు పాల్గొన్నారు.

## అప్పుడెట్లుండే 'నా రాజకీయం' ఇప్పుడుడెట్లయిందే 'స్వార్ధ ప్రయోజనం'

*మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

అప్పుడెట్లుండే 'నా రాజకీయం' ఇప్పుడుడెట్లయిందే 'స్వార్ధ ప్రయోజనం' అనే విధంగా దేశ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి రాజకీయాలు కనువిప్పును కలుగజేస్తున్నాయి. ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అయిన చందంగా అగ్రవర్ణాలు దళితులపై చూపినటువంటి నాటి స్వార్ధపు రాజకీయాలు నేడు మునుగోడు నియోజకవర్గ స్థాయిలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల నుండి నేడు జరగనున్న అసెంబ్లీ స్థాయి వరకు ప్రజలలో కనువిప్పును కలగజేస్తున్నాయి. ఎన్ని లక్షల కోట్ల రూపాయలు ఉన్నా పార్టీలు మారాలంటే నాడు అగ్రవర్ణ నాయకులు గతంలో బడుగు బలహీనవర్గాలకు చెందిన వారిపై కేసులు పెట్టి ముప్పుతిప్పలు పెట్టారు. అటువంటి బడుగు బలహీనవర్గాల నాయకులు నేడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నాయకత్వం వహిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. అయితే అలాంటి గ్రామాల్లో, మండలాల్లో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీకి మారాలంటే ఈ బడుగు బలహీనవర్గాలకు చెందిన నాయకుడి అనుమతి కావాల్సి రావడంతో అగ్రవర్ణ నాయకులు తటస్థంగా ఉ ండి పోతున్నారు. దీంతో పార్టీ మారే వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారై అయిష్టంగానే ఆయా పార్టీల్లోనే కొనసాగుతున్నారు. అందుకే బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవడం అనే సామెతకు నిదర్శనంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎదురవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## సాయుధ బలగాల కవాతు

*నడిగూడెం, నవంబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. ప్రధాన వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ వీరరాఘవులు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి పోటీ కాంగ్రెస్ మాత్రమే బిఆర్ఎస్ కాదు: బిజెపి

*మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

ఈ నెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి పోటీ కాంగ్రెస్ పార్టీ మా త్రమేనని, బిఆర్ఎస్ పార్టీ ఏమాత్రం పోటీకి సరిపడదని మునుగోడు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని బిజెపి మండల ఉపాధ్యక్షులు, ఖుదాభక్షుపల్లి శక్తి కేంద్రం ఉపాధ్య క్షులు బోయపల్లి రాజుగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శక్తి వంచన కోల్పోయి ఆయా పార్టీల నుండి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై బిజెపి పోటీ చేస్తుందని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ నిధులను వెచ్చిస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట బూత్ అధ్యక్షుడు రమావత్ గణేష్, మహేందర్, శివకుమార్, కిరణ్, నాగేష్, కృష్ణ, యాదయ్య, ప్రభాకర్, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి : ఏసిపి మొగిలయ్య

*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*




జుప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మంగళవారం వంద మంది పోలీసు బలగాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో తిరుగుతూ ప్రజలతో ముచ్చటించారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకుని సజావుగా పోలింగ్ సాగేలా అధికారులకు, పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఎస్.దేవేందర్, మహేష్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## మండలంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

*నడిగూడెం, నవంబర్ 28 ప్రభాతవార్త*



కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని శ్రీరంగాపురం, నడిగూడెం తదితర గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరిచారు. బిఆర్ఎస్‌ను గెలిపిస్తూ మేనిఫెస్టోలో పేరొ క్నన్న అంశాలన్నీ అమలు చేయడం ఖాయమన్నారు. మరోసారి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, నాయకులు గురవయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీనివాస్, బడేటి చంద్రయ్య, ఖలీల్ అహ్మద్, జలీల్, రఫీ, గౌస్, మౌలానా, గౌస్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవా లయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదానంను బొజ్జ యాదగిరి, మారతమ్మ దంపతులు అయ్యప్ప మాలాదారణ చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, కాసోజు గోవర్ధన్‌చారి, బొజ్జ రాజు, తిరందాసు జగన్నాధం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

*బీబీనగర్, నవంబర్ 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం రాజ గోపురం, విమాన గోపురం పున నిర్మాణం కోసం ముషీరాబాద్‌కు చెందిన పూస బండారి తిరుమలేష్-విజయ లక్ష్మీ దంపతులు, కుమారులు మహేష్, రోహిత్ కటుంబ సభ్యులు సమకూర్చిన రూ.లక్ష విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి-శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా భగవంతుని శేష వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డబ్బీకార్ రాజేశ్వర్, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాధచార్యులు, గౌడ సంఘం అధ్యక్షులు గోడల బాలరాజు, రాచమల్ల బాల్లింగం, పెద్దరాఉలు, అయ్యన్న, జిలకపల్లి బాలరాజు తదితరులున్నారు.


## మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు

*నడిగూడెం, నవంబర్ 28 ప్రభాతవార్త*

మండలంలో ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల పోలింగ్‌లో భాగంగా 29 పోలింగ్ కేంద్రలను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించారు. ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నెంబర్లను కూడా కేటాయించారు. అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. నేటి సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకోనున్నారు. ఈ మేరకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.

## పింగల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

*బీబీనగర్, నవంబర్ 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన 30 మంది ముస్లీం మైనార్టీ యువకులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై చేరినట్లు తెలిపారు. పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కంటి ముందు అభివృద్ధి.. ఇంటి ముందు అభ్యర్థి అన్న నినాదంతో బిఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.మోహిన్ తదితరులున్నారు.

## మండలంలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 29,580 మంది ఓటర్లు

*మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

మర్రిగూడ మండలంలో 29,580 మంది ఓటర్లు ఈ నెల 30వ తేదీన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో భాగంగా 18 గ్రామపంచాయితీల పరిధిలో 33 బూత్‌లలో 14,661 మంది పురుషులు, 14,919 మంది ఓటు హకు ్క వినియోగించుకున్నారు. ఇప్పటికే బిఎల్‌వోల ద్వారా పోల్ స్లిప్‌లు అందజేశారు. ఒకవేళ ఆయా గ్రామాల్లో పోల్ చిట్టీలు అందని వారు సదరు గ్రామాల్లోని బిఎల్‌వోలను సంప్రదించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తహసీల్దార్ బి. శ్రీనివాసులు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తారకరామన్, సిబ్బంది ఉన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపుకై ప్రచారం

*చండూరు,28నవంబర్,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం చండూరు మున్సిపాలిటీలో గల 209బూత్ కమిటి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం గౌడ్, సోమ బాలరాజు, చేగాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలు బిజెపికి అండగా నిలవాలి

.... ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ



చండూరు,28నవంబర్,ప్రభాతవార్త: మాదిగలంతా బిజెపికి అండగా నిలిచి కమలంపువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ అన్నారు. మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలపు నిచ్చారు. చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో మంగళవారం జరిగిన బిజెపికే మన మద్దతు, నో కాంగ్రెస్, నోబిఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపికే మన మద్దతునివ్వాలన్నారు. మాదిగల వర్గీకరణకు వ్యతిరేకించిన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ఓడించాలన్నారు. ఏబిసిడి వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజలను మోసం చేయడానికి రాజకీయ నేతలు కండువాలు మారుస్తున్నారని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి గత ఎలక్షన్‌లో బిజెపి కండువాతో ,ఇప్పుడు కాంగ్రెస్ కండువాతో వచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. తాను గత 30ఏళ్లుగా నల్లకండువాతోనే రాజకీయాలు చేస్తూ మాదిగ జాతి అభివృద్ధి కోసం పోరాడుతున్నానని, పేద మాదిగ జాతి కులంలో పుట్టిన తనకు ప్రజల బాధలు తెలుసని, ఆరోగ్యశ్రీ తీసుకువచ్చింది దండోరానే అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంకోసం వచ్చిన చలమల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆరోగ్యశ్రీతో 10లక్షలవరకు ఏ ఆసుపత్రిలోనైనా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చని అన్నారు. పెన్షన్లు అందించిన ఘనత దండోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు కాసాల జనార్ధన్‌రెడ్డి, ముదిగొండ ఆంజనేయులు, పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఈరిగి శ్రీశైలం, నల్లగంటి రమేష్, పుష్పాక శంకర్, దర్శనం వేణు, ఈరిగి ఆంజనేయులు, దూడల భిక్షం, చిలుక విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించిన సీనియర్ నాయకులు రాందాస్

నాగార్జునసాగర్, నవంబర్ 28, ప్రభాతవార్త:



నందికొండ మున్సిపాలిటీలో నాగార్జునసాగర్ బిజెపి అభ్యర్థి కంకణాల నివేదిత గెలుపు కోసం ఇంటింట ప్రచారం నిర్వహించిన బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము రాందాస్ మంగళవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదిత అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము రాందాస్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థి నివేదిత రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను కోరుకుంటున్నారు. అనంతరం మెనిఫెస్టివల్ ప్రజలకు వివరించారు. నవంబర్ 30నజరిగే ఎన్నికల్లో బిజెపి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజర్టీతో గెలిపించాలని ఆయన కోరుకుంటున్నారు.

## మండలంలో 144 సెక్షన్ అమలు

మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త

ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీకి ఎని న్నకలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. ఈ క్రమంలో రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ప్రచారాలకు పాల్పడవద్దని ఎస్ఐ కె. రంగారెడ్డి తెలిపారు. రాజకీయ సమావేశాలు, సభలు, ర్యాలీలు, సోషల్ మీడియాలో ప్రచారాలు, వాయిస్ రికార్డులు, ప్రెస్‌మీట్‌లు, ప్రచార రథాలు, వాట్సప్ గ్రూప్‌లో చర్చలు, విద్వేషాను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసే వరకు ఎలక్షన్ కమీషన్ నిబంధనలు అతిక్రమించవద్దని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ముగిసిన ప్రచారం... మూగబోయిన మైకులు

చిట్యాలరూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. గత 20రోజులుగా ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో సమానంగా బిఎస్‌పి, బిజెపి, సిపిఎం, ఇండిపెండెంట్ సైతం నియోజక వర్గంలో ప్రచారాన్ని హోరెత్తించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికి తిరుగుతూ తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అభ్యర్థుల గెలుపు కొరకు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం ఇంటింటి ప్రచారంతో పాటు డిజిటల్ ప్రచారం సెల్‌ఫోన్ ద్వారా ప్రచారం వాట్సప్ ప్రచారాన్ని కూడా నిర్వహించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

పెద్దవూర, నవంబర్ 28 ప్రభాతవార్త:




పెద్దవూర మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దవూర మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కొరకు శ్రమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి, టిఎమార్పీఎస్ నాయకులు బొలిగే విదా ్యసాగర్, పెరిక నాగయ్య, కొన్ని అంజయ్యగౌడ్, పూరి సాయిబాబా, ఊరే లింగయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంత వారలైనా కాంతదాసులే...! ఎంతటి ఘనులైనా పాదదాసులే...!!

మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త



ఎంతటి వారలైనా కాంతాదాసులే అనేది ద్వాపర యుగం నాటి మాట. ఎంతటి ఘనులైనా పాదదాసులే నేటి కలియుగంలో రాజకీయ నాయకులు ఓటు కోసం ఓటర్ల కాళ్ల మీద పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. తాజాగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు రమావత్ భీమానాయక్ మంగళవారం తమ ఓటును హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ మర్రిగూడ మండలంలోని రాజపేట తండా పరిధిలోని పద్మశాలి కాలనీలో రామచంద్రం పాదాలపై వేడుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. దీంతో సదరు ఓటరు నాయకుల విన్నపాన్ని అంగీకరించినట్లు భీమానాయక్ తెలిపారు. ఆయన వెంట సదన్‌లాల్ నాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, ఎద్దులపురి కృష్ణ తదితరులు ఉన్నారు.

## మిషన్ కుట్టిన చిరుమర్తి లింగయ్య

చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త:

చిట్యాల మున్సిపాలిటీలో చివరిరోజైనా ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మిషన్ కుట్టారు. అనంతరం పలు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



## ప్రజ్వల స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఒక్కరోజు మహిళల అక్రమ రవాణాపై శిక్షణ తరగతులు

నాగార్జునసాగర్, నవంబర్ 28, ప్రభాతవార్త:



ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతి భాపూలే కళాశాల ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ ప్రిన్సిపాల్ రజనీకాంత్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల అక్రమ రవాణా జరగకుండా చూసేందుకు ప్రత్యేక వాలంటీర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బాలరామకృష్ణ, కోఆర్డినేటర్ శ్రావ్య, శృతి, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు ఇచ్చే మద్యం, డబ్బుకు లొంగొద్దు

చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త:

నాయకులు ఇచ్చే మద్యం, డబ్బుకు లొంగదని, ప్రజాక్షేత్రంలో ఉండే సేవకులను గుర్తించాలని బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని కోరారు. మంగళవారం చిట్యాల మున్సిపల్ కేంద్రంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి రమేష్, జోగుశేఖర్, అవిరెండి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## ఓటర్లు ప్రలోభాలకు లొంగినా నేరమే...

**చిట్యాల రూరల్, నవంబర్ 28, (ప్రభాతవార్త):**
శాసన సభ ఎన్నికలకు రేపు (గురువారం) పోలింగ్ జరగనుంది. 28వతేది సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్ అయి సైలెంట్ పీరియడ్ మొదలైంది. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మద్యం, నగదుతో పాటు మరికొన్ని వస్తువులు ఇస్తూ ప్రలోభాలకు గురిచేస్తుంటారు. మద్యం, నగదు పట్టుబడినా వాటినితీసుకోవడానికి సమ్మతించినా అది నేరమే అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అభ్యర్థుల పక్షాన తాయిలాలు తీసుకుంటూ దొరికితే చట్టం ప్రకారం జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ కలిపి విధించే అవకాశం ఉంది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని అధికారులు ప్రచారం చేస్తున్నారు. బూత్‌స్థాయి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 1950కి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

## సిపిఐ(ఎం) పార్టీ నుండి నాయకులు బహిష్కరణ

**చిట్యాల రూరల్, నవంబర్ 28, (ప్రభాతవార్త):**
పార్టీ వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడుతూ క్రమశిక్షణ భిన్నంగా వ్యవహరించిన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు భీమిడి చంద్రారెడ్డి, పిఎసిఎస్ డైరక్టర్ కూరాకుల అంజయ్య నాయకులు భీమిడి శ్రవణ్‌రెడ్డి, రెడపాక నర్సింహుల ను సిపిఐ(ఎం) పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నట్లు ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున, పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసివారిని పార్టీ నుంది బహిష్కరించినట్లు తెలిపారు. పార్టీని బలహీనపరిచే విధంగా ఎవరు వ్యవహరించిన క్షమించేది లేదన్నారు. నేటి నుండి వీరికి సిపిఐ(ఎం) పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

## హలో...నేను మీ ఎమ్మెల్యే అభ్యర్థిని

**చిట్యాల రూరల్, నవంబర్ 28, (ప్రభాతవార్త):**
ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటల వరకు ముగిసింది. ఇప్పటి వరకు చాలా మంది ఓటర్లు, నాయకులను నేరుగా కలిసి ప్రచారం నిర్వహించారు. ఇక సమయం లేకపోవడంతో అభ్యర్థులు వాయిస్ మెసేజ్ ద్వారా ఓటు వేయాలని అభ్యర్థి వాయిస్... నేను పలానా నియోజక వర్గం, రాజకీయ పార్టీ నుంచి లేదా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. నాకు ఓటేసి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను.సమయం లేక పోవడం వల్ల మిమ్మల్ని కలవలేక పోయాను. నన్ను ఆశీర్వదించి నవంబరు 30న జరిగే ఎన్నికల్లో తమరికి కేటాయించిన గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను అంటూ వాయిస్ మెసేజ్‌లు వస్తున్నాయి. అభ్యర్థులే కాకుండా ప్రధాన పార్టీలకు చెందిన రాష్ట్రస్థాయి నాయకులు కూడా వాయిస్ మెజేసీల ద్వారా తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు.

## ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 28 (ప్రభాతవార్త)**




ప్రతి ఒక కరు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్,డిప్యూటీ తహసిల్దార్ నలబోలు ప్రవంతిలు అన్నారు. మంగళవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా, నిజాయితీగా తమ ఓటుహక్కును ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు నిజాయితీగా ఓటును ప్రతి పౌరుడు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణరెడ్డి, ఎంజిఎఫ్ లయన్ కట్ట శ్రీనివాసరెడ్డి,క్లబ్ సభ్యులు రంగారెడ్డి, విశ్వనాథ్, ఎం. సైదులు ,ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, పి.డి.రవి, కె.కృష్ణ ప్రసాద్, ఎన్.శ్రీనివాస్, భిక్షం, నగేష్ ,జి.సైదిరెడ్డి, మున్సిపాల్టీ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతిస్తారు?

**చిట్యాల రూరల్, నవంబర్ 28, (ప్రభాతవార్త):**
ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన పోలింగ్ సమయంలో కేంద్రాల్లోకి ఎవరిని అనుమతించాలి? ఎవరిని అనుమతించకూడదనే విషయంలో ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా సరే ఈ నిబంధనలు తప్పకుండా పాటించాల్సి ఉంటుంది.

**వీరికి మాత్రమే అనుమతి**

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంటు ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు సూక్ష్మ పరిశీలకులు, వీడియోగ్రాఫర్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సిబ్బంది
దివ్యాంగులు,అంధ ఓటర్లకు సహాయంగా వచ్చే వ్యక్తులు.
ఎన్నికల సంఘం అనుమతి పొందిన మీడియా ప్రతినిధులు

**అనుమతి లేనివారు**

పబ్లిక్ సర్వెంట్లుగా ఎన్నికల విధులపైవచ్చే పోలీసులకు శాంతిభద్రతల సమస్య ఎదురైతే తప్పలోపలికి వెళ్ళేందుకు అనుమతి ఉండదు.
జెడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తితో పాటు వచ్చే వారికి అనుమతి ఉంటుంది. ఇతర సెక్యూరిటీ సిబ్బంది, పోటీచేసే అభ్యర్థి వెంట ఉండే భద్రతా అధికారులు పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించేందుకు అనుమతిలేదు. మంత్రుల వెంట వచ్చే భద్రతా సిబ్బంది కూడా లోపలికి అనుమతించరు.

## తాడ్వాయిలో ముమ్మర ప్రచారం

**మునగాల, (ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తాడ్వాయిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరును చైతన్య పరుస్తూ ఓటు వేసే విధానాన్ని గ్రామస్తులకు, వృద్దులకు తెలిపడం జరిగింది. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోలా ఉపేందర్‌రావు, గట్టు ఉపేందర్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీను, గోవర్ధన్, యేసు, శ్రీరాములు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం

**మునగాల, (ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప దేవాలయంలో మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. 41 రోజుల పాటు దీక్షలో ఉన్న స్వాములకు అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. రోజుకు ముగ్గురు, నలుగురు భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ వారికి అయ్యే అన్నదాన ఖర్చులను భరించడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగేశ్వరరావు, వీరాచారి, శ్రీనివాస్, వినోదా శృతి, మధు, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి నవంబర్ 28 (ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యు లు, పద్మ నాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లయ్య యాదవ్ గెలుపు తథ్యం

**అనంతగిరి (ప్రభాతవార్త):**



ఈనెల 30వ తేదీన జరిగే కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు తథ్యం అని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రం అనంతగిరిలో మాట్లాడుతూ.. అనునిత్యం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకున్న వ్యక్తి అని కొనియాడారు. కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నేనున్నా మీకు ధైర్యం ఉండండి అని ప్రజలకు మనోధైర్యం కల్పించాడన్నారు. కారు గుర్తుకు అత్యధికంగా ఓట్లు వేసి మల్లయ్య యాదవ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని అన్నారు.

## శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం

**పెద్దవూర, నవంబర్ 28 (ప్రభాతవార్త):**



శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం బట్టు గూడెం గ్రామంలో ఇష్ట కామేశ్వరీ స్వామి హనుమాన్, అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవమునకు హాజరై ప్రత్యేక పూజలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వామి భజన కీర్తనలు అంగరం వైభవంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం స్వాములు అల్పాహారం స్వీకరించడం జరిగింది. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, షేక్ ముస్తాఫా, శ్రీకాంత్, అబ్దుల్‌కరీం, బట్టుగూడెం స్వయంభూ ఇష్ట కామేశ్వరీ స్వామి హనుమాన్, అయ్యప్ప స్వాములు, పలు గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజానీకం, తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు మృతి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 28 (ప్రభాతవార్త**
ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఒక యువకుడు ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది.హుజూర్‌నగర్ ఎస్ఐ హరికృష్ణతెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మ ర్రి రవీందర్‌రెడ్డి చిన్నకుమారుడు మర్రి మధుకర్‌రెడ్డి (28)సిఏ కోర్సు పూర్తి చేసి హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేసేవాడు.అయితే సంవత్సరం క్రితం ఉద్యోగం మానేసి వేరేచోట ప్రయత్నించగా దొరకకపోవడంతో 25రోజుల క్రితం హు జూర్‌నగర్ వచ్చాడని తెలిపారు.ఈ క్రమంలో తండ్రివద్ద ఉండటం ఇష్టంలేక తన స్నేహితుడైన రెడ్డిచర్ల నిఖిల్‌తో కలిసి శ్రీనివాసథియేటర్ సమీపంలో ఉన్న పాల్వాయి సరోజినికి చెందిన ఇంట్లో అద్దెకు ఉంటున్నాడని తెలిపారు.మూడు రోజుల క్రితం ఒంటరిగా ఉండి ఆర్థికఇబ్బందులు తట్టుకోలేక మృతి చెం దాడని మూడు రోజుల తర్వాత విషయం తెలిసిందని తండ్రి రవీందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు.

# మిర్యాలగూడను జిల్లా చేసి మీ రుణం తీర్చుకుంట



మరొక్కసారి గెలిపించండి..బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు



*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

గత పదేళ్లుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మిర్యాలగూడ రూపురేఖలు మార్చేసా..మిర్యాలగూడను జిల్లా చేసి రుణం తీర్చుకుంట..మరొక్కసారి నను గెలిపించండి అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రజలను కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో బిఆర్ఎస్ మహిళా భారీ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా రాకముందు అ తర్వాత నియోజకవర్గం ఎలా ఉందో అలోచించుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.2,97కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు, రూ.2,526 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వివరించారు. అదే విధంగా మున్సిపాలిటీలో రూ.757 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.511 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రూ.10కోట్లతో కెసిఆర్ కళాభవనం, వైకుంఠదామం, వైజంక్షన్ నుండి రాజీవ్‌చౌక్ దరకు, పట్టణంలో నలుముల రోడ్ల విస్తరణ, బటర్‌ప్లై లైటింగ్ సిస్టమ్, సిసి రోడ్లు అభివృద్ది చేయడం జరిగిందని వివరించారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని పథకాలు అమలు చేయడానికి సిఎం కెసిఆర్‌ను బలపరిచే విధంగా కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే సతీమణి నల్లమోతు జయ, మాజీ కౌన్సిలర్ అన్నభీమోజు స్రవంతినాగార్జునాచారి, రాయపూడి భవాని, మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డ తల్లి దగ్గర ఉంటే ఎంత క్షేమమో

-తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ వద్ద ఉంటే అంతే క్షేమం

-సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

-బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

ఒక తమిళనాడు వ్యక్తిని ఒక సందర్భంలో కలిసినప్పుడు అడిగాను మీ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు ఎందుకు చోటు లేదని, దానికి అతను చెప్పిన సమాధానం ఏమిటంటే నా ఇంటి బాధ నీకు ఎలా తెలుస్తుంది. అలాగే జాతీయ పార్టీలు కూడా, వాటికి మన రాష్ట్రం గురించి ఏమి తెలుస్తుంది. మళ్ళీ అడిగాను ఆ జాతీయ పార్టీలో ఉండేది కూడా మీ తమిళనాడు వాళ్లే కదా అని, దానికి తను అన్నాడు మన వాళ్ళు బండి చక్రాలే కానీ స్టీరింగ్ కాదు కదా అని, ఇంకా తను చెప్పాడు పుట్టిన శిశువు తల్లి దగ్గర ఉండాలి, అలాగే మనల్ని పాలించేవాడు మనోడై ఉండాలి, అప్పుడే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం ముందుకెళ్తుంది, అందుకే తమిళనాడు దేశంలో ప్రత్యేక స్థానం సాధించుకుంది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం కూడా కన్న తండ్రి లాంటి కేసీఆర్ పాలనలో ముందుకెళ్తున్నది, అలాగే ఆలేరు అభివృద్ధి కూడా సునీత మహేందర్ రెడ్డి సారథ్యంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి, సాగునీరు, త్రాగునీరు, సంక్షేమ పథకాలతో ముందకు వెళ్తున్నది, మరింతగా ఆలేరు అభివృద్ధి కావాలంటే సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుందాం. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వంను ఎన్నుకుందాం అని తుంగబాలు తెలిపారు. ఈ సమయంలో ప్రజలు మరొక్కసారి కారు గుర్తుకు



ఓటు వేసి తెలంగాణ రాష్ట్రంను ముందకు తీసుకెళ్లాలి అని తుంగబాలు మాట్లాడారు. ఇప్పటివరకు మనం ఏర్పర్చుకున్న పథకాలు, అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర పరిస్థితులు, శాంతిభద్రతలు సజావుగా ఉంటాయి. లేకుంటే అసమర్ధ నాయకుల చేతిలో రాష్ట్రం అధోగతి పాలయ్యే అవకాశం ఉందని తుంగబాలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందుకే నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేద్దాం. తెలంగాణ అభివృద్ధిని కొనసాగిద్దాం అన్నారు. ఈ సమావేశంలో పల్లె సంతోష్, కటకం వెంకటేష్, కొండం రాజు, పల్లె ప్రవీణన, కటకం స్వామి, రామళ్ల నరేందర్, గుర్రం సిద్ధి రాములు, కటకం వెంకటేష్, పులి నవీన్, తుంగ అక్షయ్, డోంకిని మహేందర్, కనకరాజు, కరుణాకర్, సిద్ధిరాములు, నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు మా వెంటే ఉన్నారు

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మా వెంటే ఉన్నారని చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాల్టీ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గం కక్షలు, కారుణ్యాలు, కొట్లాటలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ జైలు చుట్టూ తిరిగేవారని ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించిన తర్వాత ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఆరు మండలాలకు తీసుకొచ్చామని 95 వేల ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి పథకం కింద లక్ష నూట 16 రూపాయలు అందిస్తున్నామని, రైతులకు పంట పెట్టుబడి కోసం సంవత్సరానికి 10,000 ఎకరానికి అందిస్తున్నామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎవరు అందించడం లేదని అన్నారు. నియోజకవర్గంలో 49,393 మందికి పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయినట్లయితే విడతల వారీగా భారీగా పింఛన్లు 5 వేల వరకు పెంచుతామని చెప్పారు. మూడోసారి ఆదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ వాళ్లు ఎన్నికలు వచ్చినప్పుడు నియోజకవర్గానికి వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మున్సిపాల్టీ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమం కోసం మళ్లీ బిఆర్ఎస్ రావాలి

-ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి నల్లమోతు జయ

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*



మహిళా సంక్షేమం కోసం మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని, అందుకోసం మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి నల్లమోతు జయ ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో స్థానిక కౌన్సిలర్ రమావత్ కమిలిభీమ్లానాయక్‌తో కలిసి బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పలు సంక్షేమ పథకాలు అమలయ్యాని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# వీర్లపాలెం నుండి బిఆర్ఎస్‌లో 150 కుటుంబాలు చేరిక

-ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

*దామరచర్ల(మిర్యాలగూడ), నవంబర్ 28 ప్రభాతవార్త*



దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన 150 కుటుంబాలు డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, వైస్‌ఎంపిపి కటికం సైదులురెడ్డిల అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూపావత్ శ్రీనునాయక్, పెద్దకోటయ్య, గంగమ్మదేవాలయం మాజీ చైర్మన్ యాతం సైదులు, కాంగ్రెస్ నాయకులు రవినాయక్, కొడావత్ బీకోజి శ్రీను, కర్రెబాబు, జాను, బాలు, మంగయ్య, జానునాయక్, నాగనాయకన, సైదానాయక్, ధనావత్ గోవింద్‌నాయక్‌లతో సహా బిఆర్ఎస్‌లో చేరిన వారందరికి సిద్ధార్థ గులాభీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగిరెడ్డి హనిమిరెడ్డి, మాజీ సర్పంచులు పర్యానాయక్, కోట్యానాయక్, ఎంసి డైరెక్టర్ బాలునాయక్, యువజన నాయకులు వినోద్‌నాయక్, బాలునాయక్, కట్టెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

*కొండమల్లేపల్లి 28 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఎంతోమందికి చదువు విషయంలో చైతన్యపరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొర్ర లోక్యనాయక్, సముద్రాల సీనయ్య, వెంకటేశ్వర్లు, నల్ల నరసింహ, జగదీష్, చంద్రయ్య, అక్కిరెడ్డి, ఎపి నైజర్, అశోక్‌రెడ్డి, దేవకుమార్, అశోక్‌కుమార్, సైదానాయక్, ఈదయ్య, కలమ్మ, సంపత్‌కుమార్, దయాకర్, సౌజన్య, కవిత, రమాదేవి, సుధాకర్, వెంకటయ్య, సీతారాం, నాగరాజు, నిర్మల పాల్గొన్నారు

# గ్రామీణ పేద ప్రజలకు రెడ్‌క్రాస్ వైద్య సేవలు అభినందనీయం




-తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ స్వర్ణలత

మోటకొండూర్,నవంబర్ 28, ప్రభాతవార్త:

గ్రామీణ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంలో రెడ్ క్రాస్ ముందుందని రెడ్ క్రాస్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ స్వర్ణలత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చాడ గ్రామపంచాయతీ మదిరి గ్రామం పిట్టలగూడెంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ, సీనియర్ సిటిజన్స్, డబ్ల్యూసిడి, ఎస్‌సి డిపార్ట్మెంట్ సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో వైద్య సేవలో అంధక ఇబ్బందులు పడుతున్న పేదలకు వృద్దులకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ గ్రామాలకు వెళ్లి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. రెడ్




క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పిట్టలగూడెంలో నిరుపేదలు ఎంతోమంది వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వారికి వైద్య సేవలు అందించేందుకే ఇక్కడ వైద్య శిబిరాన్ని నిర్వహించామని చెప్పారు. 50 మంది పిల్లలకు, 70 మంది వృద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. పూరి గుడిసెలు ఉన్న పేదలకు టార్పాలిన్లు, వృద్దులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విజయ్, పిల్లల డాక్టరు కృష్ణ చైతన్య, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిద్ది బాలాజీ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, ఎస్పీ ఉపేందర్, స్పందన, రేణుక, వైద్య ఆరోగ్య సిబ్బంది సైదులు, అరుణ, ఆశాలు పుష్ప, రమ, మంజుల, పిట్టల గూడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కురు వృద్ధుడు రాంనర్సింహారెడ్డి మృతి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు,రాజకీయ కురు వృద్దుడు తాటికొండ రాంనర్సింహారెడ్డి(99) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఈయన నేరేడుచర్ల గ్రామపంచాయితీ సర్పంచ గా పని చేసి ఎన్‌టిఆర్ పిలుపు మేరకు టిడిపిలో చేరి నేరేడుచర్ల ఎంపిపిగా పని చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి శిష్యుడిగా పనిచేయడంతోపాటు ఆనమ యంలో ఇల్లెందు జైలులో మూడు నెలలు జైలు జీవి తం గడిపారు. ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటయోధులకు ఇచ్చిన పింఛన్ ఆయన తిరస్కరించారు. మాజీ మంత్రి జానారెడ్డికి ఆప్తమిత్రుడిగా పని చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి అత్యంత ఆత్మీయ సన్నిహితునిగామారి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేశారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా చిన్నకుమారుడు తాటికొండ నర్సిరెడ్డి రంగారెడ్డి జిల్లా కోర్టులో సీనియర్ జడ్జిగా పని చేస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి సామూహికంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. దేవతా మూర్తుల అలంకరణలు జరిగాయి. వచ్చిన ప్రతి ఒక్క భక్తుడు, భక్తురాలు దీపాన్ని వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం, కార్తీక పున్నమి విశిష్టతను అర్చక స్వామి వివరించారు. ఆలయంలోని ఉసిరి, తులసి, బిల్వ పత్ర వృక్షాలకు పూజలు చేసి దీపారాధన చేశారు. మహిళలు ఉసిరి, పిండి దీపాలను వెలిగించారు. ప్రసాదం, కార్యక్రమం నిర్వాహణకు దాతలు మంచాల భద్రయ్య కవిత, భాషెట్టి విష్ణు స్వప్నలు సాయం చేశారు. దాతల కుటుంబాల పేరున అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు, పెద్దలకు ప్రత్యేక బహుమతులను, పెద్దలకు పానీయాలను దాత నాళ్ల శేఖర్ పద్మా దంపతులు అందజేశారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్య



క్రమంలో మాజీ ఎంపిటిసి బల దామోదర్, నమిల బాలకృష్ణ, బిర్రు సుదర్శన్, ఎక్కలదేవి సోమరాజు, కోనూరు బిక్షపతి, బిర్రు శ్రీనివాసులు, పెంట వెంకటేశం, నంగునూరు రాజు, పుల్లూరు శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, నాళ్ళ శేఖర్, పబ్బోజు రాధమ్మ, భాగ్యలక్ష్మి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



1988-1993 ట్యూషన్ బ్యాచ్ ఎన్జీ కళాశాల మహిళా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో లెక్చరర్లు నరసింహామూర్తి, సతీష్ కుమార్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు, కమిటీసభ్యులు లెక్చరర్లను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాటలు నృత్యాలతో అలరించి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయనగరం శ్రీనివాస్, రాము, రమేష్, సునీత, కనకదుర్గ, ఫాతిమా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బసంతపురంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బసంతపురం గ్రామంలో మంగళవారం గొంగిడి యువసేన అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షుడు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్దులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, సట్టు సిద్దులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, ఎర్ర గోకుల కృష్ణ, సకినాల ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, గజ్జల రాజు, కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి విజయాన్ని కాంక్షిస్తూ కుమార్తె విస్తృత ప్రచారం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో తల్లి విజయాన్ని కాంక్షిస్తూ కుమార్తె గొంగిడి హర్షిత రెడ్డి విస్తృత ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రవతి గడప గడపకు అందుతున్నాయని అన్నారు. రాబోవు కాలంలో బీఆర్ఎస్ పార్టీతోటే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ముచ్చటగా మూడవసారి ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి ఇంటికి బీఆర్ఎసన అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, మాదాపూర్ ఉపసర్పంచన సీతరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

-అధ్యక్ష,కార్యదర్శులుగా భూలోకరావు, కర్తయ్య

మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని విజయవిహార్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు, నల్లగొండ కబడ్డీ ఎన్నిక కమిటి పరిశీలకులు రవికుమార్, చంద్రమోహన్ గౌడ్‌ల సమక్షంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా రామినేని భూలోకరావు, ఉపాధ్యక్షులుగా వెంకటరత్నం,డొమ్నిక్, ప్రధానకార్యదర్శి జి.కర్తయ్య, సహాయ కార్యదర్శులుగా జంగా లక్ష్మణ్‌యాదవ్, శ్రీకాంత్, అంజయ్య, కోశాధికారిగా చంద్రయ్యలను అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పరిశీలకులు ప్రకటించారు. ప్రతిభ కలిగిన గ్రామీణ ప్రాంత క్రీడాకారుల అభివృద్ధికి, సంక్షేమం కోసం నూతన కార్యవర్గం పనిచేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

# ఆలేరులో గొంగిడి సునీత భారీ మెజారిటీతో గెలుస్తుంది

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్**



**మోటకొండూర్,నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముచ్చటగా మూడవసారి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని వర్టూర్, చందేపల్లి, చామాపూర్ గ్రామాలలో ఆలేరు అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రచారంలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మండల



కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గడప గడపకు అందుతున్నాయని, ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తుందని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొట్ల యాదయ్య, సుధాగాని రాందాస్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.బురాన్, రెడ్డి సంఘం అధ్యక్షులు అనంతుల తిరుమల్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు బోలగాని నాగమణి, ఎగ్గిడి కృష్ణ, అనంతుల జంగారెడ్డి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, కాదురి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పోలీస్ అబ్జర్వర్



**భువనగిరి టౌన్, ప్రభాతవార్త:** పోలీస్ అబ్జర్వర్ విపుల్ కుమార్ గుండాల పోలింగ్ కేంద్రాలు 270, 271, ఆత్మకూర్(ఎం) 281, 282, 283 పోలింగ కేంద్రాలు, కొరటికల్ గ్రామం 288, 289, మోటకొండూర్ పోలింగ్ కేంద్రాలు 209, 210, 211, 212, 213, 216, చాడ గ్రామం 232, 233 పోలింగ్ కేంద్రాలను, ఆలేరు మండలం సారాజుపేట గ్రామం 200, 201 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను బూత్ లెవల్ అధికారులను, పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి సమస్యలకు తావు లేకుండా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గుండాల, మోటకొండూర్, ఆత్మకూర్(ఎం) పోలీస్ స్టేషన్‌లను పరిశీలించారు. కప్రాయిపల్లి చెక్ పోస్టును తనిఖీ చేసి పటిష్టంగా నిరంతర నిఘా చేపట్టాలని బృందాలకు సూచించారు. అనంతరం ఆలేరు మండల కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తా

**బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి**



**నాంపల్లి,28నవంబర్,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యేగా బిజెపి తరుపున పోటీ చేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం నాంపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తానుండి అంగడి బజార్ వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ప్రత్యేక పాత్ర పోషించిందన్నారు. సిఎం కెసిఆర్ కుటుంబం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని,ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన కెసిఆర్ కుటుంబాన్ని బంగారుమయం చేసుకున్నారుతప్ప ప్రజల గురించి పట్టించుకోలేదని అన్నారు. నిరుద్యోగులతోపాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. కల్వకుంట్ల కారు స్టీరింగ్ ఎంఐఎం నేత అసరుద్దిన్ చేతిలో ఉందని, అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాలను నిర్వహించడంలేదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక మతపరమైన నాలుగుశాతం రిజర్వేషన్‌లను తొలగిస్తామని, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. పెట్రోల్ ,డీజిల్‌పై వ్యాప్‌ను తొలగిస్తామని,ఉజ్వల యోజన లబ్దిదారులకు ఏడాదికి నాలు సిలిండర్లు,ఏడాదికి 6వేల ఆర్థిక సహాయం, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం,తదితర అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ ప్రపంచంలోనే మోడి మంచి గుర్తింపు పొందారని అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని,ప్రజలకోసం పనిచేసే బిజెపి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాంపల్లి మండలం గత పాలకులవల్ల వెనుకబాటుకు గురైందని అన్నారు.తనను గెలిపిస్తే నాంపల్లికి వంద పడకల ఆసుపత్రి,డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్‌డిపో తదితర సౌకర్యాలు కల్పిస్తామని హామి ఇచ్చారు.ఈ సారి తనకు అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే,మీకు అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడెల భిక్షం, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డుపల్లి శేఖర్, పోగుల వెంకట్‌రెడ్డి, బొంత వెంకటయ్య, నాంపల్లి సతీష్,పానుగంటి మహేష్, చిరుమామిళ్ల గిరిబాబు, మండల ఇన్చార్జ్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా.. ఆశీర్వదించండి : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**బీబీనగర్, నవంబర్ 28 ప్రభాతవార్త**

భువనగిరి నియోజవకర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహదేవపురం గ్రామంలో మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియొజవకర్గంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు వచ్చిన దాఖలాలు లేవన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, తనకు ఒక్క సారి అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను, ఈ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ దండెం అనిత ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్, కవాడపు శివారెడ్డి, వెంగళ భూపాల్‌రెడ్డి, మునిగల్ల కృష్ణ, జంగయ్య, కందాడి అనిల్‌రెడ్డి, స్వామిరెడ్డి, జహాంగీర్, కరుణాకర్, సురేందర్, సురేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, దండం రవీందర్, మునిగళ్ల కొండల్, కృష్ణ, పచ్చిమట్ల కృష్ణ, బాలరాజు, రాము, మునిగల్ల లక్ష్మయ్య తదితరులున్నారు.



# ఔర్ ఏక్ దక్కా భాస్కర్‌రావు గెలుపు పక్కా

**పోటెత్తిన గులాబీ శ్రేణులు..జన సంద్రంగా మారిన సాగర్‌రోడ్డు**

**వాడవాడలా ఉప్పెనలా కదిలిన జనం..ఉద్విగ్నభరితంగా సాగిన మహిళా భారీ ర్యాలీ**

**దద్దరిల్లిన మిర్యాలగూడ..తగ్గేదేలే అంటూ యువత, మహిళల నృత్యాలు**





**మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ..మిర్యాలగూడ పట్టణంలో బిఆర్ఎస్ మహిళా భారీ ర్యాలీ ఉద్విగ్న భరితంగా సాగింది.వాడవాడలా ఉప్పెనలా మహిళా జనం కదిలింది. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుండి సాగర్ రోడ్డంతా రాజీవ్‌చౌక్ వరకు జన సంద్రంగా మారింది. గులాబీజెండా చేబూనిన మహిళా గులాభీ శ్రేణులు పోటెత్తారు. దారి పొడవునా యువత, మహిళలు డప్పుచప్పళ్లకు అనునయంగా నృత్యాలు చేస్తూ తగ్గేదేలే అంటూ ఉత్సాహంగా పరుగు పరుగున ముందుకు మునుముందుకు కదిలారు. ప్రత్యేక వాహనంపై ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్, యువనేత నల్లమోతు సిద్ధార్థ పెద్ద గులాభీ జెండాను ఊపుతూ ప్రత్యేక అకర్షణగా నిలిచారు. డిజేసౌండ్స్, డప్పుచప్పళ్లతో మిర్యాలగూడ మొత్తం దద్దరిల్లింది. పట్టణంలోని 48 వార్డుల నుంచే గాక సమీప గ్రామాల నుండి మహిళలు వేలాదిగా తరలివచ్చి తమ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావుకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే సతీమణి నల్లమోతు జయ, మౌన్సీ కౌన్సిలర్ అన్నభీమోజు స్రవంతినాగార్జునా చారి, రాయపూడి భవాని, మహిళా విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో రైతు మృతి

పెన్‌పహాడ్, నవంబర్ 28, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ సర్క్యూట్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగాల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు మామిఱ కృష్ణయ్య (38) అదే గ్రామానికి చెందిన గార్లపాటి మదుసుదన్‌రెడ్డి పొలం కౌలుకు తీసుకొని నారు పోసి నారుమడికి నీరు పెట్టడం కోసం పొలం వద్దకు వెళ్లగా విద్యుత్ స్తంబం నుండి స్టార్టర్ వరకు ఏర్పాటు చేసిన తెగి ఉండడంతో దానిని మరమ్మతు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై రైతు కృష్ణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కృష్ణయ్య మృతితో బార్య పిల్లల రోదన గ్రామంలో విశాద చాయలు అమ్ముకున్నాయి. మృతునికి బార్య విజయలక్ష్మీ కుమారుడు గణేష్ కూతురు నిహారిక ఉన్నారు.

## మిర్యాలగూడలో గులాభీ జెండా ఎగురవేయాలి..భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించాలి

మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త



మీ అందరి బాగు కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే పెద్దాయన బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించి, మిర్యాలగూడ నియోజకవర్గంలో గులాభీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో ఇంటింటి ప్రచారాన్ని వార్డు ఇంచార్జి అశోక్, రేపాల అనంతరెడ్డి, మహిళలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. అనంతరం సుమారు 500మంది మహిళలతో కాలనీల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, శ్రీను, సుమతి, కార్తీక్, జ్యోతి, సునీత, లక్ష్మిలున్నారు.

## పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి

-మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో పంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్, మరుగుదొడ్లు, వీల్‌చైర్, చార్జింగ్ లైట్ తదితర సదుపాయాలను చూడాలన్నారు. అదే విధంగా పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి అల్పాహారం, భోజనం తదితర సౌకర్యాల కల్పనను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఎంఇఓ బాలాజీనాయక్, మండల నోడల్ అధికారి సాంబశివ, పంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

నాగారం 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఫణిగిరి, ఈటూరు, డి.కొత్తపల్లి, పసునూరు గ్రామాల్లో మంగళవారం ఐటిబిపి కేంద్ర పోలీసు బలగాలు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ సైదులుగౌడ్ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. మండలంలోని వర్ధమానుకోట, డి.కొత్తపల్లి గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిబిపి అసిస్టెంట్ కమాండెంట్ రమేష్‌చంద్, ఐటిబిపి సిబ్బంది, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రూట్ మొబైల్స్ సిబ్బంది విధులు ప్రధానమైనవి: ఎస్పీ

సూర్యాపేట(క్రైం, నవంబర్ 28, ప్రభాతవార్త:



ఎన్నికల నిర్వహణలో రూట్ మొబైల్ విధులు ప్రాధాన్యమైనవి అని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల పబ్లిక్ క్లబ్ హాల్ నందు రూట్ మొబైల్స్ డ్యూటీ సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులపై సలహాలు, సూచనలు అందించారు. ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం, ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడం విదులు చాలా ముఖ్యమైనవి తెలిపారు. ఎలాంటి అవరోదాలు లేకుండా సమర్ధవంతంగా విదులు నిర్వర్తించాలని, పోలింగ్ విధులతో ఉన్న సిబ్బందితో సమన్వయం కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నందు, వికాస్ పార్మసీ కళాశాల నందు సెంట్రల్ ఆర్మ్ ఫోర్స్ సిబ్బందితో మాట్లాడి ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు. ఆర్మ్ సిబ్బంది ఎవ్వరూ పోలింగ్ బూత్‌లోకి వెల్లవద్దు అని కోరారు. ఎవ్వరిపై లాటీ చూపవద్దు అని కోరారు. స్థానిక అధికారుల పూర్తి సమాచారం ఉండాలి అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగభూషణం, సీఐ రాజశేఖర్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వచ్చేది దళారీ రాజ్యం

నాగారం 28 ప్రభాతవార్త




కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వచ్చేది దళారీ రాజ్యమని తుంగతుర్తి నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు పేరాల ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వేమర పాటుగా ఉండవద్దని అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ

నూతనకల్, నవంబర్ 28, ప్రభాతవార్త:



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోలీస్ కవాత్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. నేటి నుండి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గ్రామాల్లో ఎక్కడనైనా నలుగురు వ్యక్తులు గుమ్మికూడి గుంపులు గుంపులుగా ఉండరాదని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. వీరితో పాటు పోలీస్ సిబ్బంది స్పెషల్ పోలీస్ టీం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

తిరుమలగిరి 28 ప్రభాతవార్త



ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రానికి వచ్చిన కేంద్ర బలగాల సిబ్బందికి ఎన్నికల విధులపై ఎస్పీ పలు సూచనలు చేశారు. సిబ్బంది అందరూ రెండు రోజులు ఎన్నికల ఉండాల్సి ఉంటుందని ఎన్నికల రోజు ఓటు వేయడానికి వచ్చిన ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి, పోలింగ్ అధికారికి తెలియజేయాలని చెప్పారు. ఆయన వెంట డిఎస్‌పి నాగభూషణం, సిఐ శివకుమార్, ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.

## మాదిగల మద్దతు గాదరి కిషోర్‌కుమార్‌కే

నాగారం 28 ప్రభాతవార్త



తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్-టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రవీణ్ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాదరి కిషోర్‌కుమార్ కులాలకు అతీతంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేశారని అన్నారు. గాదరి కిషోర్‌కుమార్ మాదిగలను తన సొంత బిడ్డల్లాగా కడుపులో పెట్టుకొని పదేళ్ల కాపాడుకున్నారని మాదిగ జాతి అభివృద్ధి కోసం తిరుమలగిరి మండలాన్ని దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చి ప్రతి మాదిగ కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున అందించారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ది కొనసాగాలన్న సంక్షేమ పథకాలు అందాలన్నా మూడోసారి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామెల్ కులం పేరుతో మాదిగలను మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో కండ్ల ముందు కనిపిస్తున్నాయని అన్నారు. గాదరిని మూడోసారి గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గం మొత్తం దళిత బంధు అందిస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించారని తెలిపారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను ప్రజలు మూడోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కడియం పరమేశ్వర్, మాదిగ యూత్ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు పేరాల ప్రవీణ్‌కుమార్, చిప్పలపల్లి మల్లేష్, ఉపేందర్, దేవరకొండ మురళి, శ్రీను, ఎల్లయ్య, పరుశరాములు, కృష్ణ, సోమయ్య, బాలస్వామి, మల్లేష్, సతీష్, ఉదయ్, వెంకటేష్, రవి, శివ, మధు, అజయ్, అంజయ్య, వినయ్, సందీప్, గణేష్, రంజిత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- 30వ తేదీన 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- ఓటరు 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాలి
- పోలింగ్‌కు 72 గంటల ముందు పకడ్బందీ నిఘా
- ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు జండేగా




**భువనగిరి టౌన్, ప్రభాతవార్త:** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. మంగళవారం ఆయన డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేశ్ చంద్రతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ మంగళవారంతో పూర్తి అవుతుందని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ వేసేందుకు వచ్చే వారు తమ వెంట 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రేపు ఉదయం పోలింగ్ సిబ్బంది అందరూ సంబంధిత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో రిపోర్టు చేస్తారని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ వర్గానికి సంబంధించి ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు సంబంధించి ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్‌కు 72 గంటల ముందు నిఘాను పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ సందర్భంగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ రోజు పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వర్తిస్తుందని, 144 సెక్షన్ మంగళవారం సాయంత్రం నుండి వర్తిస్తుందని తెలిపారు. వార్త పత్రికలలో అభ్యంతకర, తప్పుదోవ పట్టించే ప్రకటనల పట్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు గాను, ప్రకటనల ముందస్తు ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయడానికి వీలుగా అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు కలెక్టరేటులో ఏర్పాటు చేయబడిన ఎంసిఎంసి కమిటీ ద్వారా అనుమతి పొందాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై నిషేదం ఉందని తెలిపారు. డిసెంబరు 3వ తేదీన భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర పోలీసు బందోబస్తు వివరిస్తూ.. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి లిక్కర్ అమ్మకాలపై నిషేధం ఉందని, అలాగే ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయరాదని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సివిజల్, 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు సంబంధించి అన్ని టీములు యాక్టివ్‌గా ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో క్విక్ రెస్పాన్స్ టీము పనిచేస్తుందని, ఐదు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో 200 మీటర్ల పరిధిలో నిబంధనల ప్రకారం భద్రతా చర్యలు ఉంటాయని, ఇప్పటివరకు 11 కోట్ల 73 లక్షల విలువ గల లిక్కర్, నగదు, గంజాయి, బహుమతులకు సంబంధించినవి జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరు 1291 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలు కౌంటింగ్ తరువాత గోదాముకు వెళ్లేంత వరకు వంద శాతం పూర్తి బందోబస్తు ఉంటుందని తెలిపారు. 9 అబ్జర్వేషన్ టీములు మఫ్టీలో పని చేస్తున్నాయని, జిల్లాలోని మొత్తం 812 పోలింగ్ కేంద్రాలలో సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల నిబంధనలకు తూచా తప్పకుండా పాటించి సహకరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ ఏ.భాస్కరరావు పాల్గొన్నారు.



# ఓటర్ టర్న్ అవుట్ సెల్ ప్రారంభం

పోలింగ్ సరళికై ఏర్పాటు

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు




**సూర్యాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:** జిల్లాలో పోలింగ్ సరళి కొరకు జిల్లా స్థాయిలో ఓటర్ టర్న్ అవుట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఓటర్ టర్న్ కేంద్రాన్ని ఎస్పీ రాహుల్‌హెగ్డే తో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30న జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల వారీగా పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియ అలాగే ప్రతి రెండు గంటలకు పోలింగ్ సరళి తెలుసుకునేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పడక్బందీగా ఏర్పాట్లు

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త :** మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి బి.చెన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల డిఆర్సి కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి వెంకటగిరితో కలిసి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,31,391 మంది ఓటర్లున్నారని, వారిలో 1,13,911 మంది పురుషులు, 1,17,455 మంది మహిళలు, 25మంది ట్రాన్స్ జండర్లు ఓటర్లుగా నమోదైనట్లు పేర్కొన్నారు. ఓటింగ ప్రక్రియ విజయవంతం చేసేందుకు మొత్తం 263 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 69 కేంద్రాలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లుగా గుర్తించినట్లు తెలిపారు. వీటిలో వెబ్ కాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ ఉంచి ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పరిశీలిస్తామన్నారు. మొత్తం 30 రూట్లుగా గుర్తించి 1212 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌళిక వసతులు కల్పించినట్లు తెలిపారు. మిర్యాలగూడ డిఎస్‌పి బి.వెంకటగిరి మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 200 మీటర్ల వరకు గుంపులుగా తిరగవద్దన్నారు. ఓటింగ్ ప్రక్రియ విజయవంతానికి పూర్తి భద్రత చర్యలు చేపట్టామని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు అనుమతి లేదని, ఓటర్లు తమ ఇంటి వద్దనే ఫోన్లు ఉంచి ఓటు వేసేందుకు వెళ్లాలని డిఎస్‌పి కోరారు. ఓటర్లను అకట్టుకునేందుకు డబ్బు మద్యంతో పాటు ఇతర బహుమతులు పంపిణి చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానికంగా ఓటు లేని ఇతర ప్రాంతాల వాళ్లు వారి వారి స్వగ్రామాలకు తరలివెళ్లాలని డిఎస్‌పి అదేశించారు.

# ప్రారంభమైన సైలెంట్ పీరియడ్

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగాపోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30వతేదీ సాయంత్రం 5గంటలకు ముందు 48 గంటలు మంగళవారం నవంబర్ 28సాయంత్రం 5 గంటలనుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు.సైలెన్స్ పీరియడ్‌లో రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.జిల్లాలో 144 సెక్షన్ అమలులోకి వచ్చిందని,ఎవ్వరూ గుంపులు గా ఉండ కూడదన్నారు.సైలెన్స్ పీరియడ్‌లో మద్యం దుకాణాలు కూడా బంద్ అని,నవంబర్ 30 సాయంత్రం 5 గంటల వరకు,పోలింగ్ ముగిసే వరకు మద్యం దుకాణాలు,బార్‌లు,క్లబ్‌లుబంద్ చేయడం జరుగుతుందన్నారు.స్థానికేతరులు నియోజకవర్గాలు విడిచివెళ్లాలని,ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 1(జ) ప్రకారం సాధారణ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం,ఒపీనియన్ పోల్స్,లేదా ఇతర పోల్‌సర్వేల ఫలితాలను ప్రదర్శించడంపై కేంద్రఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.రాజకీయ ప్రకటనలు ఇవ్వకూడదని,సినిమాలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయకూడదని, వాహనాల్లో ఓటర్లను తరలిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘనల పై నగదు,మద్యం పంపిణీ పిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయాలని,100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కార్మిక శాఖ ద్వారా జారీ కాబడినజీ.ఓ.ఆర్.టీ.నెం.594,జిల్లా కలెక్టర్, ఆదేశములు ప్రకారము నల్లగొండ జిల్లా పరిధిలో గల అన్ని కర్మాగారములు దుకాణములు, వాణిజ్య సంస్థలలో పనిచేయు కార్మికులకు తేదీ 30.11.2023 (గురువారం) నాడు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని నల్లగొండ జిల్లా ఉపకార్మిక కమీషనర్ ఎం.రాజేంద్రప్రసాద్ తెలిపారు. మరియు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.